

సిరిసిల్ల టౌన్ : కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ



సిరిసిల్లరూరల్: నర్సింహులపల్లెలో ప్రచారం చేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

# అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదించండి



వీర్నపల్లి: శాంతినగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, నేతలు

- సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- రామన్నకు మద్దతుగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 3: బీఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నారాయణపూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్, మాజీ చైర్మన్ కొండా రమేశ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మజీద్, లింగాల నరేందర్, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, ఎండపల్లి క్రాంతి, బుగ్గ కృష్ణమూర్తి, పాశం దేవారెడ్డి, రాగం ఎల్లయ్య, అందె బాలయ్య, పెంజర్ల మల్లయ్య, సురభి కాంతారావు ఉన్నారు.

### పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

వీర్నపల్లి, నవంబర్ 3: పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని శాంతినగర్‌లో శుక్రవారం కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయన్నారు. ఇక్కడ సర్పంచులు కమటం మల్లేశం, పాటి దినకర్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, నేతలు శ్రీరాం నాయక్, సంతోష్, నర్సయ్య, ఆనందం, రఫీ, చంద్రం ఉన్నారు.

### అభివృద్ధి ప్రదాతకు అండగా నిలుద్దాం

గంభీరావుపేట, నవంబర్ 3: సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన మంత్రి కేటీఆర్‌కు అండగా నిలుద్దామని జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ పేర్కొన్నారు. గోరంటాలలో శుక్రవారం మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో జడ్పీటీసీ పాల్గొని అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు మ్యానిఫెస్టోపై ఓటర్లకు అవగాహన చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సర్పంచ్ కొలుముల అంజమ్మ, ఎంపీటీసీ ఎర్రం అంజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ హన్మంతరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, వహీద్, మహబూబ్ అలీ, కమలాకర్‌రెడ్డి, ఆనందం, కిష్టయ్య, సురేందర్, బాల్‌రెడ్డి, అంజిరెడ్డి ఉన్నారు.



గంభీరావుపేట: కేటీఆర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ విజయ

### పట్టణంలో ప్రచార హవా..

సిరిసిల్ల టౌన్ , నవంబర్3: సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డుల్లో కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం మూడో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి కేటీఆర్‌కు మద్దతుగా ఓట్లను అభ్యర్థించారు. బీవైనగర్ జెండా చౌరస్తాలో బీఆర్ఎస్ నేత తుమ్మ రాజు నిర్వహించిన ప్రచారంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య పాల్గొన్నారు. మైనార్టీ నాయకులు జామా మసీద్ వద్ద మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

### రామన్నకే మా ఓటు..

ముస్తాబాద్, నవంబర్ 3: సేవాలాల్ తండాకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు కేటీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ ఇన్‌చార్జిలు అక్కరాజు శ్రీనివాస్, కొమ్ము బాలయ్య, యాది మల్లేశ్ ఆధ్వర్యంలో సేవాలాల్‌తండా గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు రెడ్డినాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ కట్ట బాపూరావు, డా.చందర్, ఉపసర్పంచ్ మహేశ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

సిరిసిల్ల రూరల్, నవంబర్ 24: మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్ పర్సన్ పూసపల్లి సరస్వతి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావుతో కలిసి ప్రచారం చేశారు. తంగళ్లపల్లి, రామన్నపల్లి, సారంపల్లి, రామన్నపల్లె, గండిలచ్చపేట, ఓబులాపూర్, ఇందిరమ్మకాలనీ, రాళ్లపేటలో జోరుగా ప్రచారం చేశారు. ఇక్కడ సర్పంచులు అంకారపు అనిత, ఆత్మకూరి రంగయ్యయాదవ్, కొయ్యడ రమేశ్, బాలసాని పరశురాములుగౌడ్, నందగిరి నర్సయ్య, ఎంపీటీసీలు కోడి అంతయ్య, బైరినేని రాము, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెలరాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, కందుకూరి రామాగౌడ్, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్, పబ్బతి విజయేందర్‌రెడ్డి, బండిజగన్, మంద కనకరాజుగౌడ్, అనిల్‌గౌడ్, కోడం రమేశ్, క్యారం జగత్, బాలకృష్ణ, రాజు, సాహేదా బేగం, దుర్గయ్య, రెడ్డి పరశురాములు, శ్యాగ దేవేందర్, ఏనుగు రాజేశ్వర్‌రావు, మోహన్‌రెడ్డి, మల్లయ్య, మంద కనకరాజుగౌడ్, బండి దేవందర్‌యాదవ్, ప్రశాంత్ ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్, పెద్దూరు, రగుడు, చంద్రంపేట, ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, బోనాల, చిన్నబోనాలలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్ యాదవ్, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, రెడ్యానాయక్, ఒగ్గు ఉమ, బుర్ర లక్ష్మి, పాతూరి రాజిరెడ్డి, పోచవేణి సత్య, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, నేతలు గంద్ర రమేశ్‌రావు, మెడుదుల దేవయ్య, షేక్ అలీ, బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.



ముస్తాబాద్: సేవాలాల్ తండా గ్రామంలో తీర్మానం చేస్తున్న ముదిరాజ్ నాయకులు



ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు

కలెక్టరేట్, నవంబర్ 3: ఎన్నికల సందర్భంగా వ్యయ పరిశీలకుడు మణిగండసామి జిల్లా కేంద్రానికి గురువారం రాత్రి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆయనకు మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన కమిటీలు, బృందాలు, వాటి పనితీరును వివరించారు. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం వివరాలు తెలియజేశారు.

## కేటీఆర్ తప్ప మరో అభ్యర్థికి అవకాశం లేదు




మాట్లాడుతున్న ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ నర్సయ్య , పక్కన శంకరయ్య

సిరిసిల్ల టౌన్, నవంబర్3: సిరిసిల్ల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత, మంత్రి కేటీఆర్‌కు తప్ప మరో నాయకుడికి అవకాశం లేదని, ప్రజలు కేటీఆర్‌పైనే సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్సయ్య పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలోని తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో బీజేపీ ప్యారాచూట్ వ్యక్తులకు అవకాశం కల్పించిందని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థినే ఖరారు చేయలేదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ వచ్చాక విద్యావ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందన్నారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సబ్బని హరీశ్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగకు గంగిరెద్దు వచ్చినట్లు ఎన్నికల సమయంలో కేకే మహేందర్‌రెడ్డి సిరిసిల్లకు వస్తున్నాడని విమర్శించారు. మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి మహేందర్‌రెడ్డికి లేదన్నారు. సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. నేతన్నల ఆకలి చావులు ఆపిన మహానుభావుడు కేటీఆర్ అని కొనియాడారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూడాలని, అవగాహన లేకుండా విమర్శలు చేస్తే అభాసు పాలవుతారని హెచ్చరించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మానాల అరుణ్, నాయకులు అన్నల్‌దాస్ వేణు, కంచర్ల రవిగౌడ్, దుమాల శ్రీకాంత్, బూర విష్ణు, వెంకట్ ఉన్నారు.

## యువ ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, నవంబర్ 3: ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో నిర్వహించనున్న బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళన గోడపత్రికను బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి శుక్రవారం ముస్తాబాద్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన రాష్ట్ర, జిల్లా నాయకులు మెంగని మనోహర్, జక్కుల నాగరాజు, కొత్త సంతోష్‌గౌడ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు నవాజ్, యూత్ టౌన్ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, యూత్ నాయకులు కంచం నర్సింహులు, కోడె శ్రీనివాస్, శీలం వెంకటేశ్, సుంచు కృష్ణ, చిగురు నరేశ్, నర్సింహులు, బర్కుటి శంకర్, వంగూరి దిలీప్, పుల్లూరి శ్రీను, నల్ల శేఖర్, సుదర్శన్, మధునాయక్, ఫరూక్, సాయికుమార్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

సిరిసిల్ల రూరల్, నవంబర్ 3: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో నిర్వహించే యువ ఆత్మీయ సమ్మేళనానికి యువత తరలిరావాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నాగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో యువజన విభాగం మండలాధ్యక్షుడు అవధూత మహేందర్ అధ్యక్షతన యువ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీధర్, అర్గనైజింగ్ కార్యదర్శి నేరెళ్ల అనిల్, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్‌గౌడ్, అబ్బాడి అనిల్‌రెడ్డి, కొత్త సంతోష్, బొలవేని ఎల్లం యాదవ్, బండిజగన్ ఉన్నారు.

## జిల్లావ్యాప్తంగా డైనమిక్ తనిఖీలు

తెలంగాణ చౌక్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా డైనమిక్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాకాబందీలో భాగంగా వాహనాల తనిఖీలో పాల్గొని మాట్లాడారు. మద్యం, నగదు, మాదకద్రవ్యాలు ప్రలోభపరిచే వస్తువులను సరఫరా కాకుండా జిల్లా సరిహద్దు, మండల కేంద్రాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన 24 గంటల్లో రూ. 2 లక్షల 33వేలు స్వాధీనం చేసుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. ఈ డబ్బులకు సరైన ధ్రువపత్రాలు రెండు రోజుల్లో చూపిస్తే డబ్బులు తిరిగి ఇస్తామన్నారు. రూ.50 వేల కన్నా ఎక్కువ నగదు తీసుకెళ్లేవారు పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ కళాశాలలోని స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. టౌన్ సీఐ ఉపేందర్, ఎస్ఐలు, బీఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.